


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 27
సంచిక : 27
పేజీలు : 3

బుధవారం, ఆగస్టు 27, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# వివాదాల్లో హార్వెస్ట్ స్కూల్

ఇటీవల పాలస్తీనా గాజాపై ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా ఖమ్మం లో ర్యాలీ తీయడంతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి స్వయంగా విచారణకు ఆదేశించారు..అంతే కాకుండా హార్వెస్ట్ స్కూలుతో పాటుఈ ర్యాలీలో పాల్గొన్న దాదాపు ఇరవై ఐదు స్కూళ్లకు కేంద్ర మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసిన విషయంలో విచారణ కొనసాగుతోంది..తాజాగా స్థానికనూతనంగా నిర్మిస్తున్న హాస్టల్ భవనానికి నిబంధనలకు వ్యతిరేకంగా షట్ బ్యాక్ కోసం వదిలిన స్థలంలో కరెంట్ ట్రాన్స్ఫార్మర్స్ కోసం కాంక్రీట్ గద్దెలను నిర్మించడం తీవ్ర వివాదానికి దారి తీస్తుంది.

## - సొసైటి పేరుతో అనుమతులు - రోడ్డు స్థలం లో ట్రాన్స్ఫార్మర్స్ -నివేదికలు తారుమార్

**టి మీడియా,ఆగస్ట్ 26,ఖమ్మం బ్యూరో:** కార్పొరేషన్ నిబంధనల ప్రకారం ఏ అపార్టుమెంట్లు నిర్మించినా సొంత స్థలంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ పెట్టుకోవాలనే నిబంధన అమలులో ఉన్నది,కానీ నిబంధనలు తుంగలో తొక్కి రోడ్డు స్థలాన్ని ఆక్రమించి ట్రాన్స్ఫార్మర్స్ గద్దెలను నిర్మిస్తుండటంతో స్థానికుల్లో తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. నిత్యం రద్దీగా ఉండే రోడ్డులో మున్సిపల్ కార్పోరేషన్ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యుత్ శాఖ ఏ విధంగా గద్దెల నిర్మాణానికి అనుమతిస్తుందని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.విద్యుత్ శాఖలో పై అధికారుల పర్యవేక్షణ లోపం వలన క్రింది స్థాయి అధికారులు ఇలాంటి అడ్డగోలు అనుమతులు ఇస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇది ఇలా ఉంటే 2002 లో ఏర్పటు అయిన ఈ స్కూల్ కోసం సొసైటీ నిర్భహణ అంటూ అనుమతులు పొందారు.రక్త దాన శిబిరాలు లాంటి స్వచ్ఛంధ సేవలు చేస్తున్నము అని తప్పుడు నివేదికలు,మార్ఫింగ్ నివేదికలు తయారు చేస్తున్నట్లు ఆరోపణ లు ఉన్నాయి.

బహిర్గతం కానీ సొసైటీ వివరాలు

హార్వెస్ట్ స్కూల్ మాన్యం క్వెస్ట్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్నట్లు పేర్కొని..అందుకు సమందించిన రిజిస్ట్రష న్ వివరాలు మాత్రం భాహిర్గతం చేయడం లేదు.బైలా బైటకు తెలియనియడం లేదు.సోసైటీ నిబంధనలు ప్రకారం ఏడాది కి ఒకసారి జిల్లా రిజిస్ట్రార్ కి ఇవ్వాలిసిన కార్యకలాపాలు నివేదిక,ఆదాయం, ఖర్చులు సమావేశం వివరాలు ఇవ్వడం లేదు అనేది తెలుస్తోంది. 1,0452.26 స్కెర్ మీటర్స్ లో తమ విద్య సంస్థ ఉన్నది అని,ఆర్.పార్వతి రెడ్డి ప్రిన్సపాల్ హెడ్ అని సిబి ఎస్ ఈ అనుమతి వివరాల్లో యాజమాన్యం పేర్కొన్నది.పేరెంట్స్ కి ఇచ్చిన వివరాల్లో

మిగతా 2లో



# గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

**-డిఎంహెచ్ఓ డాక్టర్ కళావతి బాయి**



**టి మీడియా, ఆగస్టు 26, ఖమ్మం:**గర్బస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు.కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్బస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్బస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది, బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని, ఏ స్కానింగ్ కేంద్రంలో అధికంగా స్కానింగ్ లు అవుతున్నాయో పరిశీలించి ఆకస్మిక తనిఖీలు చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. గర్భిణీ లపై అంగన్వాడీ,

మిగతా 2లో

# ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం



2లో





# అధికారుల అండతో అక్రమ గ్రావెల్ తోలకాల

**-తెలంగాణ సంపద ఆంధ్రకి తరలింపు**

**-అడ్డుకున్న సిపిఎం పార్టీ నాయకులు**

**టి మీడియా, ఆగస్టు 26, ఎర్రుపాలెం**

:అధికారుల అండతో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి మాఫియా తమ ఇష్టానుసారంగా గ్రావెల్ తోలకాలు తోలుతున్నారని ముడుపుల మత్తులో అడ్డు అదుపు లేకుండా మమ్మల్ని ఎవరు ఏం చేయరని హూకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య డిమాండ్ చేశారు. ఎరుపాలెం మండల పరిధిలోని నరసింహపురం గ్రామ సమీపంలో గల గుట్టల నుండి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. సంబంధిత శాఖల ఉన్నత అధికారులు వచ్చి గ్రావెల్ తోలకాలకు అనుమతులు ఉన్నాయా? లేవా? అట్టి వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వివరణ ఇచ్చేదాకా వాహనాలను కదలనివ్వకుండా ధర్నా చేశారు. అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇక్కడ నుండి మట్టి తరలించకుండా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరయ్య మాట్లాడుతూ ఎర్రుపాలెం మండలంలో పలు మట్టి గుట్టల నుండి గత రెండు నెలల నుండి పెద్ద ఎత్తున రేయి పగలు అనే తేడా లేకుండా గ్రావెల్ ని తరలిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వనికి రావలసిన ఆదాయానికి గండి కొట్టి కొండలు కరిగిపోతున్నాయని ప్రకృతి సంపదను పిండుకుంటూ కోట్ల రూపాయలను దండుకుంటున్న మట్టి మాఫియా కు అధికారులు అండగా ఉంటున్నారని విమర్శించారు. తెలంగాణ సంపదను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తరలిస్తున్నా అధికారులలో ఎటువంటి చలనం లేదని ఉదాసీనత ప్రవర్తిస్తూ నిద్రపోతున్నారని అన్నారు. అనుమతులు లేని గ్రావెల్ వాహనాలు భారీ లోడుతో తహసిల్దార్ కార్యాలయం ముందు నుండి వెళ్తున్నా పట్టించుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటాని ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. 25 కోట్ల రూపాయలతో ఎర్రుపాలెం నుండి ఆంధ్ర సరిహద్దు వరకు నూతనంగా పోసిన రోడ్డు అక్రమ గ్రావెల్ భారీ లోడుతో వాహనాలు పగలు రేయి తిరుగుతుండంతో పగిలిపోయి నాశనమైపోతుందని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా తహసిల్దార్ ని సమాచారం కోరినా నేటి వరకు ఇవ్వలేదని అన్నారు. ఈ పరిస్థితులను గమనించితే పూర్తి సహకారం అధికారుల నుండి మట్టి మాఫియా కు అందుతుందని అన్నారు.మండల పరిధిలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తోలకాలపై ఖమ్మం జిల్లా కలెక్టర్ ను కలిసి ఇక్కడ పరిస్థితులను వివరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గామాసు జోగయ్య, చిత్తారు కిషోర్, కూడెల్లి నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు దివ్వెల వీరాంజనేయులు, కోలా నాగేశ్వరరావు, ఎడ్ల సంగయ్య, కోట చిన్న వెంకయ్య, గండేపల్లి కోటేశ్వరరావు, చిత్తారు కృష్ణ, బట్ట కుమారి, కొత్తపల్లి మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మేయర్, డిప్యూటీ మేయర్ టూర్ విజయవంతం

**టి మీడియా,ఆగస్ట్ 26,ఖమ్మం**

ఖమ్మం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలు చేస్తున్న ఆధునిక మునిసిపల్ సేవలపై అధ్యయనం కోసం మేయర్ పునుకొల్లు నీరజ ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్స్, మున్సిపల్ అధికారులు ఇండోర్ టూర్ విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు వినూత్న కార్యక్రమాలు, సాంకేతిక పద్ధతులు, శుభ్రత–పారిశుధ్య మోడళ్లను పరిశీలించారు.

**విజిట్‌లో భాగంగా:**

డోర్–టు–డోర్ కలెక్షన్, వెస్ట్ సెగ్రిగేషన్, డంపింగ్ యార్డుల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు. ఆధునిక వాహనాలు, సిఎన్‌జి. ఆధారిత వాహనాల వినియోగం, డిజిటల్ మానిటరింగ్ సిస్టమ్ అమలును సమీక్షించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్, వేర్వేరు జోన్లలో శుభ్రత పర్యవేక్షణ, స్మార్ట్ టెక్నాలజీ వినియోగం వంటి అంశాలపై విస్తృత సమాచారం సేకరించారు.

ఇండోర్ స్మార్ట్ సిటీ మోడల్‌లో భాగంగా 22 జోన్లలో అమలు చేస్తున్న సిస్టమ్‌లు, సెంట్రలైజ్డ్ కంట్రోల్ రూమ్, డాష్‌బోర్డ్ ఆధారిత మానిటరింగ్ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ "ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలు చేస్తున్న ఆధునిక వ్యర్థ నిర్వహణ విధానాలు ఖమ్మంలో కూడా అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. డోర్–టు–డోర్ కలెక్షన్‌లో శాతం పెంపు, ఆధునిక సాంకేతికత వినియోగం, ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ వంటి పలు అంశాలను ఖమ్మం నగరంలో కూడా త్వరలో ప్రారంభిస్తాము" అని తెలిపారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా మాట్లాడుతూ, "ఈ విజిట్ ద్వారా పొందిన అవగాహన ఆధారంగా ఖమ్మం నగర శుభ్రత, పారిశుధ్య ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం

**రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో కలెక్టర్**



**టి మీడియా, ఆగస్టు 26, భద్రాద్రి కొత్తగూడెం:**జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో మంగళవారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాథలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్‌బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు.జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ కొత్తగూడెం వెంకటేశ్వర్లు, డిఈ నాగేశ్వరావు, ఎన్ పి డిసి ఎల్ ఎస్. ఇ, మహేందర్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్డీవో వెంకటరమణ, కొత్తగూడెం నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వివాదాల్లో హార్వేస్ట్ స్కూల్

అదనంగా కర్సుపాండెంట్ రవి మారుత్ అంటూ చట్ట విరుద్ధంగాపేర్కొంటున్నారు.

**బ్యాంక్ ఖాతాలు పై అనుమానం**

సోసైటీ నిబంధనలు ప్రకారం ఓకే బ్యాంక్ అకౌంట్ ఉండాలి.హార్వెస్ట్ కి ఎన్ని బ్యాంక్ ఖాతాలు ఆన్నది తెలియాలి. నర్సరికి రు 30,000లు, 12 వ తరగతికి రు 80,000లు స్కూల్ ఫీజు లు అని యాజి మాన్యం ప్రకటించు కొంది. పేరెంట్స్ కి ఇచ్చే ఈ పేపర్ పై ఎక్కడ ప్రిన్స్ పాల్ సంతకం,స్కూల్ పేరు లేదు.

**నిర్వహణ కమిటీ చూడ తరమా**

స్కూల్ వారు తమ సంస్థ నిర్వహణ కు ఒక కమిటీ ఉన్నది అనిపేర్కొన్నారు.అందులో అధికారులు పేర్లు ఉన్నాయి. వి వి పాలెం ప్రభుత్వ ఉపాధ్యాయు డు కే లలిత (ఈ మే ఉపాధ్యాయు రాలు ) కమిటీ సభ్యులు గ పేర్కొనటం వీరు వపరిస్థి తి కి అద్ధం పడుతోంది .ఆ అధికారులు ప్రస్తుతం స్థానికం గ లెరు.మరి కొందరురిటైర్ రిటైర్ ,భదిలి అయిన వారు కమిటి సబ్యులు గ ఉన్నారు.

**నిర్వాహణ కమిటి సబ్యులు**

1. ఆర్ పార్వతి రెడ్డి – ప్రిన్సిపాల్ – చైర్మన్2 ఇస్లాం ఖాన్ ప్రిన్సిపాల్ కేంద్రీయ విద్యాలయ ఖమ్మం సభ్యుడు
3 బి వెంకటేశ్వర్ రెడ్డి ప్రిన్సిపాల్ ఎస్ ఆర్ , బి జి ఎన్ ఆర్ కళాశాల ఖమ్మం సభ్యుడు(నేలకొండపల్లి బదిలి అయ్యరు)4 జి పద్మావతి ప్రిన్సిపాల్, ప్రభుత్వం ఖమ్మంలో మహిళా డిగ్రీ కళాశాల సభ్యుడు(రిటైర్ అయ్యరు)
5 రెడ్ ఎన్ టీచర్ సభ్యుడు6 ఎండీ జకీర్ టీచర్ సభ్యుడు.(మరి కొన్ని వివరాలు మరో కథనం లో)

FACULTY బోధన సిబ్బంది చార్ట్

STAFF DETAILS

| S.NO. | TEACHER NAME | DESIGNATION | D.O.B |
|---|---|---|---|
| 1 | R PARVATHI REDDY | PRINCIPAL | 31/08/1974 |
| 2 | CH.V N. SEKHAR BABU | PGT | 19/07/1969 |
| 3 | SANJEEV KUMAR PATRA | PGT | 26/05/1974 |
| 4 | KNAGARAJU | PGT | 21/08/198 |
| 5 | ChSIVA NAGESWARA RAO | PGT | 28/08/1984 |
| 6 | G NARESH KUMAR | PGT | 05/03/1984 |
| 7 | GRAMAKRISHNAREDDY | PGT | 4/8/1975 |
| 8 | GSREENU | PGT | 24/05/198 |
| 9 | B HARI PRASAD | PGT | 25/06/1 |
| 10 | MDAYUBPASHA | PGT | [illegible]4/198 |
| 11 | SK KHATIJABEGUM | PGT | 8/8/1983 |
| 79 | SK. SAMEERUNNISA | PRT | 6/8/1992 |
| 80 | P BRAHMINI | PRT | 16/02/1990 |
| 81 | P NAGENDRA BABU | PRT | 14/08/199 |
| 82 | R SUBRAMANYAM | PRT | 15/06/1977 |
| 83 | P RENUKA | PRT | 3/3/1 993 |
| 84 | A MAMATHA | PRT | 14/07/1984 |
| 85 | B NAGAIAH | PRT | 14/05/1966 |
| 86 | MSIVAKUMAR | PRT | 1/5/1989 |
| 87 | I MADHURi | PRT | 4/7/1995 |
| 88 | A MAMATHA | PRT | 4/8/1 995 |
| 89 | MONITHAKUR | WELLNEES TEACHER | 27/04/197 |
| 90 | G BALA KRISHNA | PRT | 7/7/1 950 |
| 91 | KSUNITHA | PGT | 7/7/199 |
| 92 | M SAILAJA | Jr Asst | 30/05/197 |

Harve... Public school
Pakabanda B... Mamata hospital
Kh...am - 507001



## మావోయిస్టు సభ్యుల లొంగుబాటు

**టి మీడియా, ఆగస్టు 26,కొత్తగూడెం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 'ఆపరేషన్ చేయుత' కార్యక్రమంలో భాగంగా మావోయిస్టు పార్టీకి చెందిన 8 మంది సభ్యులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సమక్షంలో లొంగిపోయారు.ఈ ఏడాది ఇప్పటి వరకు 314 మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారని ఎస్పీ తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రస్తుతం జిల్లాలో 5 గురు, రాష్ట్రంలో 81 మంది మావోయిస్టులు ఉన్నారని వివరించారు. లొంగిపోయిన వారికి తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి 25 వేల రూపాయలు అందించామని, మిగతా డబ్బు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పేర్కొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు



**-తెలిపిన మాజీ ఎంపీ నామ**

**టి మీడియా,ఆగస్ట్ 26,ఖమ్మం** :వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి శుభఫలితాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. మతసామరస్యాన్ని పెంపొందించే ఈ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, వినాయక చవితి పర్వదినం పర్యావరణహిత పండుగ కావాలని, మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలని నామ పిలుపునిచ్చారు. వినాయకుడి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సకల విజయాలు సాధించేందుకు గణనాయకుడి కృప లభించాలని నామ కోరుకున్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

ఆశా లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని, వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, పీవో ఎంసిహెచ్ డా. చందు నాయక్, పీవో ఎన్సివి డా. పి. వెంకట రమణ, ఏడి కె. శ్రీనివాసరావు, డిఎంసి ఎస్డీ. సమీన్, జాగృతి ఎన్జిఓ ఎం. కుముదిని, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలలో జాగ్రత్తగా ఉండాలి

### విద్యుద్ఘాతాలకు అస్కారం ఇవ్వవద్దు : ఏఈ కే.సుధాకర్‌రెడ్డి

**టీ మీడియా,ఆగస్టు26, సింగరేణి (కారేపల్లి):**



గణేష్ మండపాల వద్ద విద్యుద్ఘాతాలకు అస్కారం ఇవ్వవద్దని కారేపల్లి ట్రాన్స్‌కో ఏఈ కర్నాటి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కారేపల్లి క్రాస్‌రోడ్ లోని సబ్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ లైన్ల కింద, ట్రాన్స్ఫార్మర్ల దగ్గర మండపాల ఏర్పాటు చేయవద్దని కోరారు. మండపాల వైరింగ్ లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్‌తో చేయించుకోవాలని సూచించారు. వైరింగ్‌లో జాయింట్లు లేకుండా జాగ్రత్త పడాలన్నారు. కరెంట్ తీగలకు హుక్కింగ్ వేసి విద్యుత్ వాడకం ప్రమాదమని తెలిపారు. మండపాల వద్ద ఎర్తింగ్‌తో త్రీ పిన్ ప్లగ్‌లను ఉపయోగించాలన్నారు. సర్వీస్ వైర్‌ను స్తంభానికి బిగించిన తర్వాత, సంబంధిత ప్రాంత లైన్‌మెన్ కి తెలియజేయకుండా ఎటువంటి మార్పులు చేయవద్దన్నారు. ఇన్వర్టర్, జనరేటర్ వినియోగిస్తే రిటర్న్ కరెంట్ వెళ్లకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రమాదాలు లేని పండుగను జరుపుకుందాన్నారు.

## సంగం వెంకట పుల్లయ్య సేవలు అమూల్యం

**టీ మీడియా, ఆగస్టు 26, కొత్తగూడెం :**



ప్రజలకు రహదారి భద్రత, చైతన్యం కల్పించడంలో భద్రాచలం రవాణా శాఖ యూనిట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్, అసోసియేషన్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, టీజీఓస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సంగం వెంకట పుల్లయ్య సేవలు అమూల్యం అని లయన్స్ క్లబ్ ఆఫ్ మిలీనియం క్లబ్ ప్రెసిడెంట్ లయన్స్ బొక్క శ్రీనివాస్ అన్నారు. ఉత్తమ రవాణా శాఖ అధికారిగా ప్రభుత్వం నుండి ఇటీవల అవార్డు పొందిన వెంకట పుల్లయ్యను క్లబ్ సభ్యులు మంగళవారం కొత్తగూడెంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తన వృత్తి ద్వారా వెంకట పుల్లయ్య సమాజానికి రోడ్డు భద్రత %-% ప్రమాదాల నివారణ కోసం వినూత్న పద్ధతుల్లో అవగాహన తరగతులు నిర్వహిస్తూ, ప్రజల్లో రహదారి భద్రతపై చైతన్యం కల్పించడంలో విశిష్టమైన సేవలు అందించారని కొనియాడారు. రోడ్డు భద్రత అవగాహనతో పాటు ఆయా సందర్భాల్లో హెల్మెట్స్ పంపిణి చేయడం అభినందనీయమన్నారు.

## బాజుమల్లాయిగూడెం జీపీని తనిఖీ చేసిన ఏపీవో

**టీ మీడియా, ఆగస్టు 26, సింగరేణి (కారేపల్లి):**



కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు.కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. పంచాయతీలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని కార్యదర్శి అనిల్‌కుమార్‌ను ఆదేశించారు. బ్లీచింగ్ పౌడర్, సున్నం, అయిల్ బాల్స్, తిమోపాస్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి డ్రైడేను పాటించేలా చూడాలన్నారు. నీరు నిలిచిన చోట అయిల్ బాల్స్ వేసి దోమలు వ్యాప్తి జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## మట్టి విగ్రహాలనే పూజిద్దాం

**టి మీడియా, ఆగస్టు 26,పినపాక ప్రతినిధి:**

వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించి, పర్యావరణాన్ని కాపాడుదామని ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పినపాక ఎంఈఓ కొమరం నాగయ్య పిలుపునిచ్చారు.పినపాక మండలంలో విద్యార్థులతో మట్టి విగ్రహాలను తయారు చేయించి ముందస్తుగా వినాయక చవితి పండుగను నిర్వహిచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఈ సందర్భంగా మట్టి విగ్రహాలపై అవగాహన కల్పించడం , పర్యావరణాన్ని కాపాడడం కోసం ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఖమ్మం ఆర్టీసీ ఆర్ఎం నిర్వాహకం

### -డ్రైవర్ ఆత్మహత్య యత్నం



**టీ మీడియా, ఆగస్టు 26,ఖమ్మం బ్యూరో :**ఆర్ టి సి మణుగూరు డిపో లో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్.కె సైదులు సాహెబ్ ని కండక్టర్ తో డ్రైవర్ గా చేసే సర్వీస్ నుండి తొలగించి, బలవంతంగా డ్యూటీలు వేసి వెళ్ళవలసిందే అని చార్ట్ దగ్గర సూపర్వైజర్లు , అసిస్టెంట్ మేనేజర్ వేధింపులకు గురి చేస్తున్నందున గతంలో రెండుసార్లు గుండె ఆపరేషన్ అయిన నేను రాత్రి డ్యూటీలు చేయలేనని ఎంత వేడుకున్నా కనికరించకుండా ఉండడంతో డిపో మేనేజర్ గారిని సైదులుని కలవగా నా పరిధిలో లేదు రీజనల్ మేనేజర్ గారిని కలిసి పర్మిషన్ తెచ్చుకుంటే కండక్టర్ డ్యూటీలు వేస్తానుఅన్నారు . రీజనల్ మేనేజర్ని కలవగా సమస్య పరిష్కారం కానందున మనస్తాపం చెందిన ఎస్కే సైదులు డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినారు, ఆర్ఎం సమస్య పరిష్కరించనందున ఆత్మహత్యాయత్నం కి పాల్పడినారు, ఇట్టి విషయాన్ని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గూడూరు సత్యానారాయణ మరియు రీజినల్ ప్రెసిడెంట్ బి ఎస్ రెడ్డి, రీజనల్ సెక్రెటరీ పిల్లి రమేష్ తీవ్రంగా ఖండించినారు, రీజనల్ మేనేజర్క తండ్రి లాగా కార్మికులను అక్కున చేర్చుకుని సమస్యలు పరిష్కరించాలి కానీ సమస్యలను జటిలం చేయటం కార్మికులను ఇబ్బందులకు గురి చేయటం మంచిది కాదని తెలియజేసినారు. ఇప్పటికైనా ఖమ్మం రీజినల్ మేనేజర్ గారు కార్మికుల లో నెలకొన్న అశాంతిని తొలగించి కార్మిక సమస్యలు పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేస్తుందని బూదాటి. శ్రీనివాసరెడ్డి రీజియన్ అధ్యక్షులుపిల్లి రమేష్ రీజియన్ కార్యదర్శి తెలియజేసినారు.

## యాంటీ ర్యాగింగ్ పై అవగాహనా సదస్సు

**టీ మీడియా,ఆగస్టు26, ఖమ్మం:**



ర్యాగింగ్ విద్యార్థుల జీవితాలను చిద్రం చేస్తుందని ఖమ్మం ఖానాపురం హవేలీ సబ్ ఇన్స్పెక్టర్ గౌతమి తెలిపారు. మంగళవారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సన్ఇన్స్పెక్టర్ గౌతమి మట్లాడుతూ ఏవిధమైన దుశ్చర్య అయినా అది మాటల ద్వారా కాని, చేతల ద్వారా కాని, మానసికంగా కాని, సెక్సువల్ గా కాని ఇతరులకు ఇబ్బంది కలిగించడం ర్యాగింగ్ గా పరిగణిస్తారని, విద్యార్థులు తెలిసితెలియక అజ్ఞానంలో ఇటువంటి తప్పిదాలకు పాల్పడి జీవితాలను నాసనం చేసుకోవద్దని సూచించారు .తమ కళాశాలలోని విద్యార్థులు క్రమశిక్షణను అవలంబించడం ద్వారా ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్ గా నిలబడగలిగామని, విద్యార్థుల మధ్య సఖ్యతను పెంపొందించడం ద్వారా సీనియర్ జూనియర్ అనే భేదం లేకుండా చేయగలిగామని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ర్యాగింగ్ కు బాధితులైన వారు ఆత్మవిశ్వాసం కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడే అవకాశం ఉన్నందున ఇతరులతో పంచుకోవడం ద్వారా ధైర్యము పొందగలరని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు.పిల్లలలోని మార్పులను తల్లిదండ్రులు గమనించాలని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ర్యాగింగ్ కు పాల్పడిన, బాధితులైన వారి వ్యక్తిత్వాన్ని గమనించాలని, మార్పులు చిన్నవిగా ఉన్నప్పుడే కౌన్సిలింగ్ అందిచాలని సూచించారు. తమ కళాశాలలోని యాంటీ ర్యాగింగ్ కమీటీని విద్యార్థులు వినియోగించుకొని తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుని కుటుంబానికి ఆర్ధికసాయం

**టీ మీడియా,ఆగస్టు26, సింగరేణి (కారేపల్లి):**



కారేపల్లి గ్రామపంచాయతీ లో మృతి చెందిన మాజీ గ్రామపంచాయతీ కార్మికుడు ఆదెర్ల వెంకటయ్య కుటుంబానికి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్ (టోనీ) ఆర్ధిక సాయం అందించారు. మంగళవారం వెంకటయ్య కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదేశాలతో వెంకటయ్య సంస్మరణ కార్యక్రమాన్ని ఆర్ధికసాయం చేశారు. ఈకార్యక్రమంలో సోసైటీ డైరక్టర్ అడ్డగోడ ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సురేందర్‌మనియార్, తాజుద్దీన్, మాడే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హైవే పై ప్రమాదాలు జరగకుండా చర్యలు



**టి మీడియా,ఆగష్టు 26, ముదిగొండ :** మండల పరిధిలోని గోకెనేపల్లి సమీపంలో గత కొద్ది రోజుల క్రితం జాతీయ రహదారిపై ప్రమాదం జరిగి ఇద్దరు మృతి చెందిన విషయమై రహదారిపై ప్రమాదం సంభవించిన ప్రదేశాన్ని నేషనల్ హైవే అధికారులతో కలిసి పరిశీలించి ప్రమాదాలు జరుగుతున్న విధానాన్ని నేషనల్ హైవే అధికారులకు వివరించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సిఐ మురళి సూచించారు.

## 11 కెవి విద్యుత్ లైన్ ను మార్చడానికి లైన్ క్లియర్



**టి మీడియా,ఆగష్టు 26, ముదిగొండ :**

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని ఎస్సీ మరియు బీసీ కాలనీ మీది నుంచి వెళ్తున్న 11 కెవి విద్యుత్ లైన్ ను మార్చడానికి విద్యుత్ సంస్థ తగిన ఏర్పాట్లు చేసి పని ప్రారంభించగా ముదిగొండ నుంచి గోకినేపల్లి వెళ్లే రహదారి వెంట ఉన్న స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేయగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,విద్యుత్ శాఖ సూపరింటెండిగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ నాగేశ్వరరావు మరియు నేషనల్ హైవే అథారిటీ డిఈ ఎమ్ హరి కృష్ణ , ఏఈ బి చైతన్య,ఆర్ అండ్ బీ డిఇ జి చంద్ర శేఖర్, ఏఈ సీహెచ్ గోపి స్థానిక మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణి స్థానిక ఎస్ఐ మరియు స్థానిక నివాసులతో చర్చించి వారి యొక్క అభిప్రాయాన్ని తెలుసుకొని ఎవరికి ఇబ్బందులు లేకుండా రోడ్డు కొలతలు వేసి విద్యుత్ లైన్ ను ఏర్పాటుకు అందరి అంగీకారంతో స్తంభాలు వేయ డానికి మార్కింగ్ లు వేయటం జరిగింది.ఈ కార్యక్రమం ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలు మరియు వెంకటాపురం గ్రామస్తులు అధికారులకు అందరికీ ఎమ్.శ్రీనివాస్ ఏఈ విద్యుత్ శాఖ, ముదిగొండ ధన్యవాదాలు తెలియజేశారు.

## వినాయక భజనలు

**ఆనాటి పూజలు**

1-ఆ.వె.
ఊరికొక్క పెద్ద ఉత్సవ గణపతిన్
కొలువు దీర్చి గరిక కోరి తెచ్చి
ఊరివారు కలిసి ఉత్సాహ ముప్పొంగ
భజనలు సలుపుదురు భక్తి తోడ !
2 ఆ.వె.
ఇరువదొక్క పత్రి యింపుగా నమరించి
ఎలుక వాహనమును ఎక్కుమనుచు
మూషికమ్మునకును ముద్దుగా ఉండ్రాళ్ళు
తినగజేసి భూత హితము చాటి !
3 ఆ.వె.
అన్నదమ్ముల వలె ఆ గ్రామమంతయు
ధనిక,పేద యనెడి తగవు లేక
తొమ్మిది దినములుగ తోరణములు కట్టి
పిండి వంటలన్ని పెట్టి మొక్కు !
4 ఆ.వె.
ఆదుకొను గణపతిని అందాల ,రంగుల
తీరు తీరు తీర్చి దిద్దినారు
భక్తి,శ్రద్ధ తోటి బాల,వృద్ధులకంత
పిండి వంటకముల పంచి , తినిరి
5 ఆ.వె.
నవవిధముల పూజ నవరాత్రులందున
భక్తులంత కూడి భజన జేసి
వాడవాడలన్ని వరుసగా దిరుగుచూ
గంగలో కలిపిరి కడకు, మ్రొక్కి!

ఈనాటి భజనలు
1 ఆ.వె.
వాడవాడ వెలసె వరసిద్ధి గణపతుల్
భక్తులు పెరిగారు భజన మారె
నవ దినముల పేర నాట్యాలు,డీ జే లు
చిలిపి జాగరణలు, చీట్లపేక !
2 ఆ.వె.
విఘ్న నాయకునకు విఘ్నాల కలిగించు
ఘన వినాయకులకు గాన భజన
నాయకుని గనినంత నటనలు జేతురు
" చంద వేయు" మనుచు చంపుచుంద్రు!
3 ఆ.వె.
దారి పొడవు వైర్లు దాటించు చుండాలి
షాకు తగిలి జనులు చచ్చి తీరు
ఆది దేవుడనుచు ఆరాధనలు జేయ
కొందరి మరణాలు కొంప గూల్చు !
4 ఆ.వె.
వరుస వాహనములు వందిమాగదులతో
బారి వాహనములు బాట నిండ
నీళ్ళరేవు నందు నిలుచుండ నీయరు
బారి కేన్ల తోటి పట్టి విడుచు!
5 ఆ.వె.
నాటి బంధుప్రీతి నట్టేట గలిసేను
ఉపకరించు మాట ఊసులేదు
రోడ్డు కడ్డముండి రోగుల పోనీక
ప్రాణములను దీయ పాడి యగునె?

............... **కోట పెంటయ్య**
**విశ్రాంత భాషోపాధ్యాయులు.కారేపల్లి .**
**ఖమ్మం జిల్లా.ఫోన్ నం.90149 77041**